# సృష్టి
# జనజీవన దర్పణం

కోకలతూరి క్రిష్ణయ్య



Dedicated to our Beloved Grand Children



సృష్టి, మానవ పరిణామదశలు సవివరంగా

# సృష్టి - జనజీవన దర్పణం

రచయిత

**కేకలతూరి క్రిష్ణయ్య**

చిరునామా :

ఇ.నెం. 8-3-678/46, ప్రగతినగర్,

యూసఫ్‌గూడ, హైదరాబాదు - 500 045.

ఫోన్ నెం. 040-23747172, సెల్ : 09394033678

**Srusti - Janajeevana Dharpanam**
By
**Kekalthuri Krishnaiah**

First Published : August 2013

Price : Rs. 200/-

Pages : 288

Copies : 1000

DTP : **Sri Hari Malyala**
Ph : 9985128532

Cover Page : **Sri D. Parthasaradhi**
Ph : 09848516896

Printed
**Printline Printers**
Himayathnagar, Hyderabad.
Phone : 09346113112

**Copy Rights : Author**

Copies Available with the Author
and
Vishalandra Publishers

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | కృతజ్ఞతలు | ix |
| | ముందుమాట | x |
| | అభిప్రాయాలు | xix |
| 1. | సృష్టి అంటే ఏమిటి? | 25 |
| 2. | కాలము | 26 |
| 3. | విజ్ఞానశాస్త్ర ప్రకారం విశ్వాంతరాళము | 26 |
| 4. | విస్ఫోటన (బిగ్‌బ్యాంగ్) నకు పూర్వపరిస్థితి | 27 |
| 5. | విశ్వ విస్తరణ - కృష్ణ శక్తి | 27 |
| 6. | సృష్టి ఎంతకాలం నిలిచి ఉంటుంది | 28 |
| 7. | హిందూవేదాలు - పురాణాలు ఏమి చెప్పాయి | 29 |
| 8. | గ్రహాలు భూగోళం మీద మానవజీవనం | 30 |
| 9. | కృష్ణపదార్థం - అదృశ్యశక్తి | 32 |
| 10. | విశ్వాన్ని నడిపించే నాలుగు శక్తులు | 33 |
| 11 | జీవుల మనుగడకు అనుకూల ప్రతికూల పరిస్థితులు | 33 |
| 12. | మానవ తొలి జీవన విధానము | 35 |
| 13. | చరిత్ర కాలాన్ని ఏ విధంగా నిర్ణయిస్తారు | 37 |
| 14. | జీవన విధానము | 37 |
| 15. | యుగము - యుగాంతము | 39 |
| 16. | త్రిగుణాలు | 40 |
| 17. | పంచభూతాలు (పంచభూతాల నుండి స్థూలశరీరము, తన్మాత్రల నుండి ఇంద్రియములు ఏర్పడిన విధము) | 41 |
| 18. | మతములు - ఆధార గ్రంధాలు | 45 |
| 19. | హిందూ సంస్కృతి (వేదమతము) | 45 |
| 20. | హైందవ శాస్త్ర గ్రంథములు | 46 |
| 21. | నిర్దుష్టంగా వల్లించే పద్ధతులు | 49 |
| 22. | వేదమతం - భారతీయ సంస్కృతి గురించి విఖ్యాత చింతనాశీలురు | 51 |
| 23. | హిందూ సంస్కృతి | 52 |
| 24. | హైందవ - ఆర్యజాతి వారి సంఘం | 54 |
| 25. | హిందూ దర్శనము | 55 |
| 26. | ఆర్యులు వారి గోత్రం | 56 |
| 27. | హిందూరాజుల పాలన | 57 |

| | | |
|---|---|---|
| 28. | వేద విద్య - సంస్కృతి పతనావస్థ | 58 |
| 29. | ఆధునిక భారత దర్శనము | 59 |
| 30. | హిందూ దర్శన పున:స్థాపన | 60 |
| 31. | రామకృష్ణపరమహంస | |
| 32. | ఆధునిక దార్శనికులు (రవీంద్రుడు) గాంధీ, అరవిందుడు, ఇఖ్‌బాల్, ఎమ్. ఎన్. రామ్, సురేంద్రనాధ్ గుప్త, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ | 63 |
| 33. | ఇస్లాం మతము | 70 |
| 34. | ఖురాన్ లోని విషయములు క్లుప్తంగా | 71 |
| 35. | అరబ్బు దర్శనము | 75 |
| 36. | అషారమతము | 82 |
| 37. | సూఫీ మతము (రహస్యవాదము) | 83 |
| 38. | ఇస్లాం మతము (మహమ్మదీయమతము) | 85 |
| 39. | ఇస్లాం మత చారిత్రక వికాసము | 86 |
| 40. | క్రైస్తవ మతము | 94 |
| 41. | క్రైస్తవ దర్శనము | 97 |
| 42. | చార్వాకం - ప్రాచీన తాత్విక వాదము | 100 |
| 43. | బుద్ధుడు - బౌద్ధ దర్శనము | 102 |
| 44. | జైన దర్శనము | 106 |
| 45. | షడ్దర్శనాలు | 110 |
| 46. | సిక్కుమతము | 111 |
| 47. | హిందూవేదపురాణాలు - సృష్టిక్రమము | 116 |
| 48. | ఇస్లాం మతములో సృష్టిక్రమము | 119 |
| 49. | బైబిలులో సృష్టిక్రమము | 120 |
| 50. | మతముల ప్రవక్తలు / బోధకులు | 122 |
| 51. | ఇస్లాం మత ప్రవక్త - వారి జీవితము | 123 |
| 52. | క్రైస్తవ మత స్థాపకుడు - ఆయన జీవితం | 127 |
| **53.** | **పూజా ప్రార్థనా విధానములు** | **128** |
| | ఎ) హిందూ సంస్కృతి | 128 |
| | బి) ఇస్లాం ప్రార్థన ఆరాధన పద్దతులు | 137 |
| | సి) క్రైస్తవ మత ప్రార్థనలు | 154 |

54. **స్త్రీ జీవన విధానము - హక్కులు**

ఎ) హిందూ సంస్కృతిలో స్త్రీ పాత్ర 161

బి) ఇస్లాంలో సంస్కృతిలో స్త్రీ పాత్ర 168

సి) క్రైస్తవ స్త్రీ జీవన విధానం - హక్కులు 169

55. **వివాహములు - వివాహ విధానం**

ఎ) హిందూ వివాహ వ్యవస్థ - నాడూ, నేడూ 171

బి) ఇస్లాం మత వివాహ విధానం 177

సి) క్రైస్తవ వివాహ విధానము 189

56. **పరదా పద్ధతి (ముసుగు)**

ఎ) హిందూ సంస్కృతి 196

బి) ఇస్లాం మత సంస్కృతి 196

సి) క్రైస్తవ మత పద్దతి 197

57. **అంతిమ సంస్కారములు**

ఎ) హిందూ సంస్కృతి 197

బి) ఇస్లాం అంత్యక్రియల విధానం 206

సి) క్రైస్తవ మృతుడికి చేయు సంస్కారములు 208

58. **బాల్యదశలో చేసే ఆచారములు**

ఎ) హిందూ సంస్కృతి - ఉపనయనం 212

బి) ఇస్లాం బాల్యంలో నిర్వహించే ఆచారములు 217

సి) క్రైస్తవులు బాల్యం నిర్వహించే ఆచారములు 219

59. **ప్రార్థనకు వాడే పూసలు (జపమాల) పద్దతి**

ఎ) హిందూ మతము 220

బి) ఇస్లాం మత జపసాధన 224

సి) క్రైస్తవ జపమాల ప్రార్థన 225

60. **సన్యాసులు - వారి ధర్మము**

ఎ) హిందూ సంస్కృతి 228

బి) ఇస్లాం మత ఫకీర్ 231

సి) క్రైస్తవ సన్యాసి (బ్రహ్మచారి) జీవితం 232

61. పండుగలు - వేడుకలు

ఎ) హిందూ సంస్కృతి 233

బి) ఇస్లాం పండుగలు విశిష్టత 245

సి) క్రైస్తవ మత పండుగలు 250

62. ముగింపు

1. మతము - దాని బాధ్యతలు 252
2. ఇస్లాం, క్రిష్టియన్స్, యూదుల మూలపురుషుడు 253
3. ఇతర మతాల పుట్టుక - ధ్యేయం 254
4. మతసామరస్యం 256
5. దైవత్వము 258
6. అద్వైత్వం బ్రహ్మ 258
7. దేవుడు కనబడతాడా? ఎక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు 260
8. ప్రపంచ జనాభా - మతాల వారి సంఖ్య 261
9. కర్మలు - వాటి ఫలితాలు 263
10. కర్మ సిద్ధాంతం - నిత్యజీవితము 265
11. దైవానుగ్రహానికి అనుసరణీయ పద్ధతులు 266
12. విశ్వప్రేమ 267
13. ముక్తి పదానికి యోగసాధన 267
14. పరిణామంలో మానసిక సదృశ్యత 268
15. శరీర సౌష్టవం - మంచి అలవాట్లు 269
16. మతము - యోగవిద్య 271
17. ఆత్మ - దాని విధులు 272
18. మానవమెదడు 274
19. చంద్రుడు - మనసు 277
20. దివ్యజ్ఞాన దృక్పదము (థియోసాఫికల్‌వ్యూ) 279
21. కుండలిని సాధనా క్రియలు 281
22. ప్రాణాయామము 281
23. కుండలిని శక్తి 282
24. కణములు - వాటి అమరిక 283
25. కుండలినీ స్థానము - పరిణామ దశలు 283

# సృష్టి - జనజీవన దర్పణం
## సృష్టి అంటే ఏమిటి?

ఏదైనా ఒక వస్తువును కల్పన చేయుటే సృష్టి. అంటే లేనిదానిని కల్పించుట. లేనిదానిని సృష్టించుటను నిజం కాదని కూడా అనుకోవచ్చు. ఊహతో ఒక చిత్రము గీయుట, ధ్వని పుట్టించుట, ఒక కథలోని పాత్రలు, సన్నివేశాలు అనుభవాలు ఇవి అన్నీ సృష్టి రూపాలే. ఆ సంఘటనలు వాస్తవాలు కావు అని తెలిసినా అందులో లీనమై పోతాము. అంటే నమ్మకము కలుగజేసి ఊహా లోకంలోనికి (అవాస్తవ లోకంలోకి) తీసుకెళ్ళుట.

ఇంద్రజాల విద్య నేర్చిన వారు మనలను మైకములో (మాయ) ఉంచి, లేనిది ఉన్నట్లు భ్రమించేట్లు చేస్తారు. రైలులో, బస్సులో ప్రయాణించేటప్పుడు బయట మనం చూసే వస్తువులు చలనం ఉన్నట్లు కనబడతాయి. అది అంతా భ్రమ - ఇప్పుడు టి.వి.లు, సినిమాలు కూడా భ్రమను కలిగిస్తున్నాయి.

ఈ సృష్టి కూడా అంతే. లేనిదానిని కనబడునట్లు చేయుట. అంటే మనకు కనబడే ప్రపంచమంత అబద్ధమా? ఇదంతా కల్పనేనా? నిజం కాదా? నిజమే. అంతా నిజమే. కానీ ఎంత వరకు? ఇది నిజమే అను భావనకు (భ్రమకు) వశమై ఉన్నంత వరకు. ఆ భావము నుండి బయట పడినప్పుడు సత్యం తెలుస్తుంది. బయటపడటం అంటే ఈ ప్రపంచమును వదలిపోవుటం కాదు. ప్రపంచంలో వుంటూనే దానిని గురించి సత్యం గ్రహించాలి. మనకు కనబడు ప్రపంచమంతా నిజం కాదు అంటే అపుడు మనం కూడా నిజం కాదు. అదెలా సాధ్యం. మనకు జీవం ఉన్నది. కదులుతున్నాం. ఆహారం తీసుకుంటున్నాము. వయసులో పెరిగి మార్పు చెందు తున్నాము. అదే సృష్టి రహస్యం. కనబడుచున్న ఈ ప్రపంచమంతా ఒక భ్రమ. భ్రమలో ఉన్నంతవరకు ఆ భ్రమ నిజమే అవుతుంది. చీకటిలో త్రాడును పాముగా భ్రమిం చినపుడు, ఆ భ్రమ ఉన్నంత వరకు అది పాముగానే కనబడుతుంది.

ఈ భ్రమకు ఉపనిషత్తులలో ఉదాహరణ చెప్పారు. "కనబడు ఈ ప్రపంచమంతా నిజం అను భావనా రూపమే మావన జీవితం" పంచభూతములతో ఏర్పడి మనసుతో కూడి ఉండు ఈ భూతాత్మకు (భౌతిక శరీరం) కనబడునది అంతా నిజమే అవుతుంది. మనసు ఆత్మను గ్రహించినప్పుడు కనబడునది అంతా శాశ్వతము కాదు అను సత్యం తెలుస్తుంది.. శాశ్వతమైనది నిజం (సత్యం). శాశ్వతం కానిది నిజం కాదు. సృష్టి శాశ్వతం కాదు. కాలమునకు లోబడి యుండునది సృష్టి. అందువలన అది నిజం కాదు. కాలమునకు అతీతమైనది సత్యము, శాశ్వతము, అది పరమాత్మ.

బంధాలు, అనుబంధాలు, ఆత్మ, పరమాత్మ, ముక్తి మొదలగు జీవునకు సంబం ధించిన విషయ వివరణ ఈ పుస్తకం ముగింపులో చర్చించి వివరణ ఇవ్వగలను.

**కాలము -** మానవునికి సంబంధించినంత వరకు కాలమే దైవం. దేవుడే పరమాత్మ. దేవుడైన పరమాత్మ సృష్టి సంకల్పమును నెరవేర్చునది దైవము. అదే కాలం. సృష్టికి పూర్వము, సృష్టిలోను సృష్టికి తరువాత కూడా నిలచియుండు శాశ్వతుడు పరమాత్మ.

ఈ సృష్టికి ఒక ప్రణాళిక ఉంది. పరమాత్మ సంకల్పించిన సృష్టి రచనదే ప్రణాళిక. అదే కాలము. కాలము వలననే సృష్టి ముందుకు సాగుతోంది. కాలం శాశ్వతం, కాని చంచలం. కాలమునకు రూపం లేదు. కానీ కాలం నిత్యం మార్పు చెందును అంటే భావం ఏమిటి? కాలం శాశ్వతంలో రూపం లేదు. రూపం లేనప్పుడు ఈ మార్పు ఉండదు. అయినా దానికి చాలా రూపములున్నాయి. నిజానికి ఇవి కాలం యొక్క రూపాలు కావు. కాల పరిమాణం (కాలం) కోసం మానవుడు ఏర్పరుచుకున్న కాలప్రమాణములు (units of time) సెకనులు, నిముషములు, గంటలు, పగలు, రాత్రి, వారములు, నెలలు, సంవత్సరములు, శతాబ్దములు, యుగములు మొదలగునవి. దీని వలన వర్తమాన కాలమునకు పరిమాణము చెప్పవచ్చును. మొదలు కాని చివర కాని చెప్పవచ్చును. భూత, భవిష్యత్ కాలము కూడ దీని వలన నిర్దిష్టమైన సంఘటనలు గుర్తు పెట్టుకో వచ్చును. ప్రణాళికాబద్ధ జీవితము, కార్యక్రమాలు రూపొందించుకోవచ్చును.

కాలప్రణాళిక రూపొందిన తర్వాత దానిని మార్చుట ఎవ్వరికీ సాధ్యం కాదు. అంటే కాలము దానితో సృష్టి ముందుకే  సాగుతాయి. వెనుతిరగవు. కాలము అతిక్రమించుట ఎవరికి సాధ్యము కాదు. ఎంతటి గొప్పవారికైనను కాలము యొక్క తత్త్వము సంపూర్ణముగా అర్థమగుట సాధ్యము కాదు. కష్టమైనను, సుఖమైనను కాలము యొక్క ఆటగా గ్రహించి చిత్తశుద్ధి కలిగిన వారికి శాంతి లభించును. అంటే తన హద్దులో తాను ఉన్నాడని భావము, కాలమును అనుసరించి మనము ప్రవర్తించాలి.

## విజ్ఞాన శాస్త్ర ప్రకారం విశ్వాంతరాళము

ప్రారంభంలో ఈ విశ్వము ఒక అనంత సాంద్రత గల తేజోమయమైన అండముగా ఉండేది. ఆ అండములోని ఉష్ణోగ్రత పదివేల మిలియన్లు, అనగా మెయ్యి కోట్ల డిగ్రీల కంటే అధికము. ఆ స్థితిలో ద్రవ్యము పరమాణు రూపములో ఉండజాలదు. ఎలక్ట్రానులు, ప్రోటానులు, న్యూట్రాను మొదలగు సూక్ష్మరేణువులకంటె సూక్ష్మతరమైన కణములు, అత్యద్భుతమైన శక్తి కలిగినవి ఆ అండములో వుండేవి. ఆ అండము సుమారు 6000 కోట్ల సంవత్సరాల క్రితం ఒక్కసారిగా పేలింది. ఎందుకు పేలిందో మాత్రం తెలియదు. అలాగ పేలి విస్తరించడం ప్రారంభమైన తరువాత ఉష్ణోగ్రత కాంతి తగ్గినప్పుడు పైన చెప్పిన కణములు ఉదజని (హైడ్రోజన్), హీలియమ్ తదితర పదార్థాలు పరమాణు వులుగా, తరువాత అణువులుగా మారాయి. తరువాత వాయువు ఇంకా చల్లారి యితర మూలకములు ఏర్పడి, వాటి సమ్మేళనముల వలన గెలాక్సీలు, నక్షత్రాలు, గ్రహాలుగా ఏర్పడినవి. ఆ శక్తిని విశ్వరోదసిలో చెల్లాచెదురుగా విరజిమ్మినప్పుడు కాంతిని పదార్థంగా

మార్చే టెలిస్టార్ అనే శక్తి వలన నకత్రాలు, గోళాలు ఏర్పడినాయి. ఆ శక్తి ఏమిటో ఎవరికి తెలియదు. అది దైవసంకల్పం. ఒక్క పాలపుంతలో సూర్యగోళం ఇతర గోళాలు వేలకొలదీ వుంటాయి. ఇలాంటి పాలపుంతలు, గెలాక్సీలు రోదసిలో అనంతంగా ఉన్నాయట. వేలకోట్లు లెక్కకు అందవు. భగవంతుడు అనంతుడు అనడం అందువల్లనే. ఆకాశం అనంతం. సృష్టిని మనం చూడలేం. అంచనాలే వేయలేం. అది మానవాతీతం. అపరిమితం. ఆయా గోళాల, గ్రహాల జీవమే భగవంతుడు. ఆ బ్రహ్మాండ విస్ఫోటన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

**విస్ఫోట (బిగ్‌బ్యాంగ్)నకు పూర్వస్థితి -**

ఈ సిద్ధాంతము ప్రకారం కొన్ని కోట్ల సంవత్సరాలకు పూర్వం విశ్వాంతరాళంలోని పదార్థమంతా ఒకచోటికి తిరిగి రూపు దాల్చిందని, ఆ గోళం అంతర్భాగములో వున్న భరించలేని అసాధారణ ఒత్తిడివలన ఆ పదార్థమంతా ప్రచండ వేగంతో విస్తరించి పోతున్నదని, ఆ సందర్భంలోని వివిధ దశలలో నక్షత్రాలు, గ్రహాలు మొదలైనవి ఏర్పడినాయని తెలుపుతున్నారు. ఆ అండమును వారు (కాస్మిక్ ఎగ్) విశ్వాండమని పిలిచారు. ఆ గోళంలోకి సూక్ష్మకణాలు ఎక్కడినుంచి వచ్చాయి? ఆ అండమునకు పూర్వం ఏమి ఉన్నది? అనే ప్రశ్నకు జవాబు లేదు.

విస్ఫోటన జరిగిన తర్వాత కొంతకాలం విస్తరించిన తర్వాత ఆ విశ్వాంతరాళం లోని పదార్థము తన గురుత్వాకర్షణ శక్తిని కోల్పోయి మరల ప్రచండవేగంతో వెనుకకు ఆకర్షించబడి ప్రయాణించి తమ మూల స్థానానికి చేరుకుంటాయి. అక్కడ సంకోచము చెంది బ్రహ్మాండమైన ఉష్ణము, పీడన, సాంద్రతలుగల అండముగా మారుతుంది. తమ తిరుగు ప్రయాణదశలో పదార్థము తమ మూలరూపమైన సూక్ష్మాతి సూక్ష్మమైన శక్తికణాలుగా మార్పు చెందుతాయి. అవి తేజోరూపం సంతరించుకొంటాయి. ఆ అండములో ఊహించలేనంత సాంద్రత వుంటుంది. ఈ శక్తి సాంద్రత గరిష్టస్థాయికి చేరి మరి సంకోచం సాధ్యము కాని స్థితిలో అండము విస్ఫోటము చెందుతుంది. అనగా ఈ విశ్వ సృష్టిక్రమము సంకోచ వ్యాకోచ లక్షణములు గలది. ఈ వ్యాకోచ సంకోచాలు ఒకదాని తర్వాత మరొకటి పునరావృతమౌతూనే వుంటాయి. చక్రనేమి క్రమములో యిది నిరంతరం సాగుతూనే వుంటుంది.

**విశ్వ విస్తరణ - కృష్ణ శక్తి**

ఇప్పుడు మన పాలపుంతతో పాటు యావత్ విశ్వంలో మొత్తం 400 బిలియన్ (ఒక బిలియన్‌కు వందకోట్లు) నక్షత్ర సమూహాలు ఉన్నట్లు అంచనా, విశ్వచరిత్ర, నక్షత్రాల నిర్మాణం కూడా అప్పట్లో శాస్త్రకారుల అంచనాకు అందలేదు. విశ్వమంతా జాజ్వల్యమానమైన వికిరణాశక్తిలో ఉన్నట్లు ఊహించడానికి సైతం చాల సమయం పట్టింది.

అయితే దశాబ్దం క్రితం వెలుగు చూచిన 'విశ్వవిస్తరణ' పరిశోధన శాస్త్రంలో కీలకమైన మలుపు అయింది. సుమారు 5 బిలియన్ సంవత్సరాలుగా విశ్వం వ్యాకోచిస్తూ ఉందని దాని వేగ వృద్ధిరేటు పుంజుకుంటోందని అప్పట్లో పరిశోధకులు ధృవీకరించారు. శూన్యమహా అఖాతంలోని అదృశ్యశక్తి లేదా కృష్ణశక్తి ద్వారానే వారు అసలు ఆచూకీ కనుగొన్నారు. 'విశ్వ గురుత్వాకర్షక నిరోధకం'గా అదృశ్యశక్తిని వారు నమ్మారు. ప్రస్తుత శాస్త్రవేత్తల పరిశీలనకు అందిన విశ్వనిర్మాణంలోని గెలాక్సీలు, క్లస్టర్లు, సూపర్ క్లస్టర్లు వంటి వాటికంటే మూడు రెట్లు అధికభాగాన్ని ఈ కృష్ణశక్తి ఆక్రమించింది. ఆనాటి విజ్ఞానం మేరకు, విశ్వం కదలకుండా స్థిరంగా ఉంచడానికి' ఈ అదృశ్యశక్తే దోహదపడుతున్నట్లు మొట్టమొదట ఐన్‌స్టీన్ ప్రతిపాదించాడు. 'విశ్వస్థిరరాశి' (Cosmological constant) గానూ ఆయన పేర్కొన్నారు.

**న్యూటన్ 'ఐన్‌స్టీన్' సిద్ధాంతములు**

శాస్త్రీయ పద్ధతిలో మానవుడు విజ్ఞాన సేకరణకు పూనుకున్నాక అనేక ఆధునిక శాస్త్రాలు అవతరించాయి. సృష్టిలోని ప్రతిపదార్థ స్థితి, గతి, శక్తి, గమన ధర్మాలను తెలుసుకొనే అవకాశం వాటివల్ల కలిగింది. ఇక సిద్ధాంతాలంటేనే సామాన్యులకు అంత తేలికగా అర్థమయ్యేవి కావు. విశ్వవిజ్ఞానంలో మైలు రాళ్ళుగా చెప్పదగిన న్యూటన్ సూత్రాలు, ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం ప్రధానమైనవి. అనేక కొత్త అధ్యయనాలకు ఉపయోగ పడినవి.

17వ శతాబ్దంలో ఐజాక్ న్యూటన్ గతి నియమాలను కనిపెట్టడంతో ఆధునిక శాస్త్రపరిశోధనలు ఊపందుకున్నాయి. **20వ శతాబ్ది ఆరంభంలో ఆల్బర్టు ఐన్‌స్టీన్ సాధారణ సాపేక్ష సిద్ధాంతం ఖగోళ, భౌతిక శాస్త్ర అధ్యయనానికి పునాది వేసింది. ద్రవ్యరాశిని శక్తిగాను, శక్తిని ద్రవ్యరాశిగాను మార్చవచ్చన్న సంగతి దీనిద్వారానే మానవజాతికి వెల్లడయింది.** 1960లో ఆయన దీనిని ప్రకటించారు. న్యూటన్ సూత్రాలలో మొదటది వస్తు జడత్వ ధర్మాన్ని వెల్లడిస్తే, రెండవది వస్తుబలాన్ని గురించి వివరించింది. పదార్థం లేదా వస్తువు స్థితిగతులలో ద్రవ్యరాశి పరిమాణం, బరువులో కూడా పరిగణనలోకి వస్తాయి. **'చర్యకు ప్రతిచర్య' సమానంగాను, వ్యతిరేక దిశలోను ఉంటుందన్నది న్యూటన్ మూడో సూత్రం.** ఈ సిద్ధాంత ఆధారంగానే విశ్వంలోని పదార్థాల ధర్మాల్ని, స్వభావాల్ని, గమనాల్ని, శక్తిని, ద్రవ్యరాశిని ఖగోళ నిపుణులు అంచనా వేయగలుగుతున్నారు.

**సృష్టి ఎంతకాలం నిలిచి ఉంటుంది?**

**పదార్థానికి సృష్టి, స్థితి లయలు సాధారణ ధర్మములు. పదార్థ జాతమైన సృష్టికి కూడ ఇవి వర్తిస్తాయి. కాబట్టి సృష్టి కొంతకాలం నిలిచివుండి, వృద్ధి పొందిన తరువాత లయము చెందుతుంది. లయ అనగా క్రమపద్ధతిలో తిరిగి తిరిగి సంభవించడం.** మన సంగీతంలో లయ, నాట్యంలో లయ తెలుసును. సృష్టిలో కూడ ఈ లయ అంటే పునరావృత లక్షణం వున్నదని గ్రహించాలి.

సృష్టి ఒక మహాకల్పకాలం నిలిచి వుంటుంది.ప్రతి మహాకల్పాంతములో ప్రళయం సంభవిస్తుంది. ఆ మహాప్రళయంలో పంచభూతాలు ఒకదానిలో ఒకటి కలిసి లయించి పోయి మూల ప్రకృతిలో కలిసిపోతాయి. భూమి నీటిలో కలిసి, నీరు అగ్నిలో దహించి పోయి, అగ్ని వాయువుచే హుతమై, వాయువు ఆకాశములో అనగా బ్రహ్మ యొక్క రాత్రికాలమని అర్థము. మరల బ్రహ్మకు పగలు ప్రారంభం కాగానే సృష్టికార్యం పున: ప్రారంభమౌతుంది. ఈ విధంగా ఎన్నోసార్లు జరిగింది. ఇంకెన్నోసార్లు జరగ బోతున్నది.

ప్రళయ క్రమం గమనించితే సృష్టిలో పంచభూతాల ఆవిర్భావం ఏ క్రమంలో జరిగిందో సరిగా దాని వ్యతిరేక క్రమంలో ప్రళయం జరుగుతుంది. బ్రహ్మయొక్క పగలు సహస్ర మహాయుగాలన్నారు. ఈ యుగాలేమిటో తెలుసుకుందాము. మనకు నాలుగు యుగాలున్నాయి.

1. కృతయుగము 17,28,000 సంవత్సరాలు.
2. త్రేతాయుగము 12,96,000 సంవత్సరాలు.
3. ద్వాపరయుగము 8,64,000 సంవత్సరాలు.
4. కలియుగము 4,32,000 సంవత్సరాలు.

మొత్తము నాలుగు యుగాలు కలిపి 43,20,000 సంవత్సరాలు. ఇది మహా యుగము. ఇట్టి మహాయుగాలు ఓ వెయ్యి అంటే 43,2000 X 1000 = 43,20,000,000 సంవత్సరాలు. 432 X $10^7$. ఇది బ్రహ్మకు ఒక పగలు. బ్రహ్మ రాత్రికూడా అదే పరిమాణం కలది. అనగా 432 X $10^7$ X 2 = 864 X $10^7$ సంవత్సరాలు బ్రహ్మకు ఒకరోజు. ఇట్టివి 365 రోజులు బ్రహ్మకు ఒక సంవత్సరం. ఇది 365 X 864 X $10^7$ = 31536 X $10^8$ సంవత్సరాలు. బ్రహ్మాయువు నూరు సంవత్సరాలు. అనగా 31536 X $10^8$ X 100 = 31536 X 10 31536000000000 కోట్ల సంవత్సరాలు.

వర్తమాన 28వ మహాయుగములో కృత, త్రేతా , ద్వాపర యుగములు, కలి యుగములో ఇప్పటికి (2012) 5112 మానవ సంవత్సరములు గతించాయి.

ఇక్కడ బ్రహ్మ అంటే పరబ్రహ్మ కాదు. పరబ్రహ్మ శాశ్వతుడు. ఆయనకు ఆయువు అనేది ఉండదు. కాబట్టి ఈ బ్రహ్మ హిరణ్యగర్భుడు. బ్రహ్మాయువు ముగియగానే ఆ స్థానంలో మరొక బ్రహ్మ హిరణ్యగర్భుడు సృష్టి కార్యనిర్వహణకు ఏర్పాటవుతాడు. ఈవిధంగా మళ్ళీ మళ్ళీ అనంతంగా జరుగుతూనే వుంటుంది. ఇది చక్రభ్రమణం వంటిది.

**హిందూ వేదాలు - పురాణాలు ఏమి చెప్పాయి ?**

మన పూర్వులు చెప్పిన హిరణ్యాండము, ఆ హిరణ్యాండము విస్ఫోటనము చెందడము, ద్వంద్వాల సృష్టి. తరువాత పంచభూతాత్మకమైన నక్షత్రాలు. గ్రహాల సృష్టి మొదలైన విషయాలు ఈనాడు ఖగోళ శాస్త్రజ్ఞులు, భౌతిక శాస్త్రజ్ఞులు పరిశోధించి

జ్ఞాపకశక్తిని వాడుకునే కొద్దీ పెరుగుతూనే ఉంటుంది. (డీక్విన్సీ)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2079**

* * *

**Read other books of Kekalathuri Krishnaiah @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kekalathuri+Krishnaiah&id=65**